క్లుప్తంగా

ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయం



మరికల్: మండల కేంద్రంలో నిర్మిస్తున్న సరస్వతీ ఆలయ నిర్మాణానికి వృద్ధురాలు ఆర్థిక సాయం చేశారు. మరికల్‌కు చెందిన 104 ఏళ్ల బాపని శేషమ్మ తన వద్ద పొగుచేసుకున్న రూ. 25వేలను మంగళవారం తన కుమారులతో కలిసి ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఆర్థిక సాయం చేసిన ఆమెకు నిర్వాహకులు పాదభివందనం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. శ్రీనివాసశర్మ, సుందరయ్యశర్మ, ప్రభుశర్మ, వెంకటేశ్వర్లుశర్మ, నాగరాజ్‌శర్మ, ఆలయ నిర్వాహకులు దుబాయ్ రాములు, లంబడి రాములు, కొండారెడ్డి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కోస్గి: స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతు పనుల కారణంగా నేడు బుధవారం ఉదయం 8గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ పర్వతాలు ఒక ప్రకటనలో తెలిపారు. మరమ్మతుల కారణంగా కోస్గి సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలతోపాటు కోస్గి పట్టణం, మున్సిపల్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వ్యవసాయ, వాణిజ్య, గృహ వినియోగదారులు ఈ విషయాన్ని గుర్తించి సహకరించాలని సూచించారు.

ఆలయానికి బోరు మోటారు వితరణ



మాగనూర్: మండలంలోని వడ్వాట్ శ్రీ ఆంజనేయస్వామి ఆలయం వద్ద భక్తుల కోసం ఆలయ కమిటీ సభ్యులు నూతన బోరు వేయించారు. అయితే నీటికోసం కావాల్సిన మోటార్‌ను అమ్మపల్లికి చెందిన భక్తుడు కుర్వనారయణ తనవంతు సాయంగా బోరుమోటార్ తీసుకురావడంతో మంగళవారం గ్రామపెద్దలు ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తుల దాహం తీర్చేందుకు ముందుకు వచ్చిన నారాయణను అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నర్సింహులు, గ్రామస్తులు సర్దార్ నర్సింహులు, రాములు, ప్రతాప్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, తిమ్మప్ప, బసంత్‌రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంబలి కేంద్రం ప్రారంభం



నర్వ: ఉందేకోడ్‌లో వేసవి దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటుచేస్తున్న అంబలి కేంద్రంతో అయ్యప్పభక్తుల సేవలు అభినందనీయమని గ్రామస్తులు అన్నారు. మంగళవారం గ్రామంలో అంబేడ్కర్ కూడలిలో అంబలి కేంద్రాన్ని అయ్యప్ప భక్తులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల నుంచి వచ్చే బాటసారులకు, గ్రామస్తులకు ఈ అంబలి కేంద్రం ద్వారా కొంత ఉపశమనం కలుగుతుందన్నారు. అంబలి కేంద్రాన్ని ప్రారంభించి అనంతరం ప్రజలకు అంబలిని అందించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువకులు, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి వెండి ఆభరణం అందజేత



మరికల్: మండలంలోని హనుమాన్‌వాడ ఆంజనేయస్వామికి కుమ్మరి చెన్నప్ప అనే వ్యక్తి వెండి అభరణం అందజేశారు. మంగళవారం ఆలయంలో పూజలు చేసి ఆలయ నిర్వాహకులకు, పూజరి సమీక్షంలో ఆయన వెండి అభరణం అందజేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా బండ లాగుడు పోటీలు

దేవరకద్ర: కౌకుంట్ల మండలం పేరూర్ గ్రామంలో మంగళవారం ఉగాది పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఎద్దుల బండి గిర్క పోటీలు, బండలాగుడు పోటీలు నిర్వహించారు. టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పోటీలను ప్రారంభించంగా గ్రామానికి చెందిన ప్రజలు పెద్ద ఎత్తున హాజరు అయ్యారు. బండలాగుడు, ఎద్దుల బండి గిర్క పోటీలను ఎంతో ఉత్సహ భరితంగా జరిగాయి. మొదటి బహుమతి కింద రూ. 5016, రెండో బహుమతి రూ. 2516, మూడో బహుమతిగా రూ. 1600 అందజేశారు. వనంరాములు, కృష్ణయాదవ్, నరేష్‌గౌడ్,పాల్గొన్నారు.



కృష్ణాలో ..



మాగనూర్‌లో..



ఊట్కూర్‌లో..

ఊరూరా ఉగాది వేడుకలు

- పొలం పనులకు శ్రీకారం చుట్టిన రైతులు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- ప్రారంభమైన క్రోధి నామ నూతన సంవత్సరం



కోస్గిలో పంచాంగ శ్రవణం చదివి వినిపిస్తున్న పురోహితుడు

మరికల్: క్రోధినామ సంవత్సరం ఉగాది పర్వదిన సందర్భంగా మంగళవారం మండలంలోని ఆయా గ్రామాల్లో ఆనందోత్సహాల మధ్య ఉగాది పండుగ నిర్వహించారు. మంగళవారం ఉదయం గ్రామాల్లో ప్రజలంతా వారి నివాసాలను శుభ్రపరుచుకుని, మామిడి తోరణాలతో అలంకరించి, పచ్చడి, భక్షాలు తదితర తిపి వంటలతో ప్రత్యేక పూజలు అనంతరం వాటిని ఆరగించారు. స్థానిక ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో బ్రహ్మణులు ఉగాది పంచాంగ శ్రావణం వినిపించారు.

ఊట్కూరు: మండలంలోని ఆయాగ్రామాల్లో ఉగాది పండగ సందర్భంగా వివిధ సంస్థలవారు ఘనంగా ఉత్సవాలను నిర్వహించారు. మండలంలోని ఆర్‌ఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో ఉగాది పండగను ఘనంగా నిర్వహించారు. విశ్వహిందూపరిషత్ ఆధ్వర్యంలో కాషాయ ధ్వజాన్ని ఎగరవేశారు. అలాగే చౌడేశ్వరి, గోశాల హనుమాన్ మందిర్ వద్ద పంచాంగ శ్రవణాన్ని ఏర్పాటుచేసి పచ్చడి పంపిణీ చేశారు. భాస్కర్, గజ్జెల శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, భరత్, అశోక్‌కుమార్, రాములు పాల్గొన్నారు..

మాగనూర్: మండలంలోని స్థానిక శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఉగాది పర్వదినాన్ని పురష్కరించుకుని ఆలయ ఆవరణలో ఉగాది పంచాంగ శ్రవణాన్ని చదివి వినిపించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు, ఆనంద్‌గౌడ్, ఎంపీపీ శ్యామలమ్మ, చెన్నప్ప, ఆంజనేయులు, వాబయ్య, కృష్ణయ్య, వాకిటి శ్రీనివాసులు, ఉదయ్‌కుమార్, మధుసూదన్‌రెడ్డి, రవి పాల్గొన్నారు.

కృష్ణా: మండల కేంద్రంతోపాటు గుడెబల్లూర్, చేగుంట, కున్సీ, ఆనంపల్లి తదితర గ్రామాల్లో ఉగాది పండుగ సందర్భంగా ఆలయాల్లో ప్రజలు ప్రత్యేకపూజలు చేశారు. కున్సీలోని వేణుగోపాల స్వామి ఆలయంలో పూజలుచేసి భక్తులకు పచ్చడి పంపిణీ చేశారు. మండలంలోని గుడెబల్లూర్ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవా లు ప్రారంభం సందర్భంగా మంగళవారం ఉగాది తెలుగు నూతన సంవత్సరాన్ని పురష్కరించుకుని ఉత్సవ విగ్రహాలను పల్లకిలో కృష్ణానదికి తీసుకెళ్లారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి ఆలయానికి చేర్చారు. గ్రామ పెద్దలతోపాటు ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

మద్దూరు: మండలంలో ప్రజలు ఉగాది పండగను ఘనంగా నిర్వహించారు. ప్రజలు దేవాలయాలకు వెళ్లి పండుగ సందర్భంగా మొక్కులు తీర్చుకున్నారు. మండల కేంద్రంలో కోట్ల అంజేయాస్వామి దేవాలయం ఆవరణలో రాఘవేంద్రచారి పంచాగ శ్రవణం చేశారు. కోట్ల ఆంజనేయస్వామి ఆలయ కమిటీ, మద్దూరు యువజన సంఘాల ఆధ్వర్యంలో ఉగాది పచ్చడిని పంచారు. అనంతరం సచివాలయం వద్ద అనవాయితీ గ్రామ పెద్దలతోకలిసి ఎంపీపీ విజయలక్ష్మి ప్రతి కూలనికి ఆకువక్క పంచారు. అలాగే నిడ్జింత శివారులోని తిరుమలేశుడి ఆలయంలో పంచాగ శ్రవణ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. ఎంపీటీసీ వెంకటయ్య గ్రామస్తులు రాములుగౌడ్, బాబు స్వామి, శివకుమార్, వెంకట్‌రాములుగౌడ్, శివ రాజ్, కన్నప్ప, సంజీవ్‌కుమార్, లక్ష్మప్ప, ఆంజనేయులు, రాములు, శ్రీనివాస్, పాల్గొన్నారు.

కోస్గి: మండల పరిధిలో తెలుగువారి నూతన సంవత్సర ఉగాది వేడుకలు మంగళవారం ఊరూరా ఘనంగా కొనసాగాయి. పర్వదినం సందర్భంగా ఇళ్లలో పిండివంటలు చేసి గ్రామ దేవతలకు నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పట్టణంలోని లక్ష్మీవేంకటేశ్వర శివసాయి అయ్యప్ప ఆలయాల్లో ప్రారంభమైన క్రోధి నామ నూతన సంవత్సరంలో అంతా మంచి జరుగాలని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ శివారులోని బీసీ కాలనీ ఆంజనేయస్వామి ఆలయంలో కౌన్సిలర్ తుడుం మంజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాలనీ యువకులు భక్తులకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. చెన్నారం గ్రామంలో మాజీ సర్పంచ్ మమత మల్లేష్ ఆధ్వర్యంలో పచ్చడి వితరణ చేశారు. ఇదే క్రమంలో గుండుమాల్, బిజ్జారం, హన్మాన్‌పల్లి గ్రామాల్లో యువకులు పచ్చడి వితరణ చేశారు. ఈ సందర్భంగా పట్టణ శివారులోని బీసీ కాలనీ ఆంజనేయస్వామి ఆలయంలో కౌన్సిలర్ తుడుం మంజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాలనీ యువకులు భక్తులకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. చెన్నారంలో మాజీ సర్పంచ్ మమత మల్లేష్ ఆధ్వర్యంలో పచ్చడి వితరణ చేశారు. ఇదే క్రమంలో గుండుమాల్, బిజ్జారం, హన్మాన్‌పల్లి గ్రామాల్లో యువకులు పచ్చడి వితరణ చేశారు.



మద్దూరులో ..



మరికల్‌లో..



గుడెబల్లూర్‌లో

హరితహారం మొక్కలకు నిప్పు

నారాయణపేట రూరల్ : ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని హరితహారంలో నాటిన మొక్కలకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టారు. ఈ సంఘటనలో దాదాపు 200పైగా మొక్కలు అగ్నికి ఆహుతి అయ్యాయి. వివరాలిలా.. మండలంలోని సింగారం గేట్‌నుంచి మక్తల్ క్రాసింగ్ వరకు గత ఏడాది పెద్ద ఎత్తున హరితహారంలో మొక్కలు నాటారు. అయితే వాటి పరిరక్షణకు వాచర్‌ను ఏర్పాటుచేసి నీరుపోసి పెంచుతున్నారు. కాగా మంగళవారం మధ్యాహ్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు శ్రీ దత్తబృందావన్ బీఈడీ కళాశాలకు వెళ్లేదారి వద్ద నాటిన మొక్కలకు నిప్పుపెట్టారు. మధ్యాహ్నం బాగా ఎండగా ఉండటం కాగితాలు, గడ్డి అంటుకుని హరిత హారం మొక్కలు సైతం అగ్నికి ఆహుతి అయ్యాయి. పొగలు రావడాన్ని గమనించిన వాచర్ హన్మంతు వెంటనే అక్కడికి వెళ్లి చూసి సంఘటన విషయాన్ని పంచాయతీ కార్యదర్శి కాంతరాజుకు తెలియచేశారు. ఆయన హుటాహుటిన అక్కడికి చేరుకుని పంచాయతీ నీరు తెచ్చి ఆర్పే ప్రయత్నం చేయగా ఫలితం లేకుండా పోయింది. అంతలోనే ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మంటలను ఆర్పివేశారు. అప్పటికే తిప్రస్‌పల్లి వైపు అర కిలోమీటర్‌కు పైగా నాటిన దాదాపు 200పైగా మొక్కలు కాలి బూడిదయ్యాయి.



మంటలు ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

ఎక్లాస్‌పూర్ పార్క్‌కు జింక పిల్ల

నారాయణపేట రూరల్ : మండలంలోని కొల్లంపల్లికి చెందిన తుప్పలప్ప తన మేకలను తీసుకుని మంగళవారం తన గ్రామ శివారులో మేపుతున్నాడు. ఈ క్రమంలో మేకల మందలో అనుకోకుండా జింకపిల్ల కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే టాస్క్‌ఫోర్సు కానిస్టేబుల్ రామ్‌కుమార్ అక్కడికి చేరుకుని ఫిరెస్ట్‌బీట్ ఆఫీసర్ సంతోషకుమార్‌కు అప్పగించారు. ఆయన దాన్ని ఎక్లాస్‌పూర్ పార్క్‌కు తరలించారు.

వైభవంగా బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలు



నారాయణపేట రూరల్: మండలంలోని అంతారంలో మంగళవారం బొడ్రాయి ప్రతిష్ఠాపన వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజలు చేశారు. అర్చకుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి ప్రతిష్ఠాన చేశారు. ఎమ్మెల్యే పర్ణికారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులకు అన్నదానం చేశారు.

మాజీ జెడ్పీటీసీకి పరామర్శ

నారాయణపేట జెడ్పీటీసీగా పనిచేసిన పుష్పలతను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే కలుసుకున్నారు. ఇటీవల ఆమె భర్త బాలరాజ్‌గౌడ్ గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకున్న ఆమె మండలంలోని అంత్వార్‌కు వెళ్లి ఆమెను పరామర్శించారు. మాజీ ఎంపీపీ సదాశివరెడ్డి పాల్గొన్నారు.

ప్రారంభం కాని ధాన్యం కొనుగోలు

- కోతకొచ్చిన వరిపైర్లు
- మిల్లులు ట్యాగింగ్ కాక ఆలస్యం
- 14 ఐకేపీ, 3 పీఏసీఎస్ ధాన్యం కేంద్రాలు



వరి పంటను నూర్పిడి చేస్తున్న యంత్రం

దామరగిద్ద: ఆరుగాలం కష్టించి పండించిన పంటను అమ్ముకునేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న కొనుగోలు కేంద్రాలు సకాలంలో ప్రారంభించక పోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ప్రకటించి మద్దతు ధర కంటే తక్కువ ధరకు ప్రైవేట్ మార్కెట్‌లో విక్రయిస్తు నష్టపోతున్నారు. మండలంలో 12500లకు పైగా ఎకరాల్లో వరిసాగు చేయగా భూగర్భ జలాలు పడిపోవడంతో వందల ఎకరాల్లో రైతులు పంటలు ఎండిపోవడంతో పెట్టుబడులు నష్టపోయారు. కాగా ముందస్తుగా సాగుచేసిన రైతుల పంటలు కొతకు రావడంతో చేతికొచ్చిన పంటను అమ్ముకుందామన్నా ప్రభుత్వం సకాలంలో కొనుగోకేంద్రాలను ప్రారంభించక రైతులు మరింత నష్టపోవాల్సిన దుస్థితి నెలకొంది.

మిల్లుల ట్యాగింగ్ ఆలస్యం

మండలంలోని 30గ్రామ పంచాయతీల పరిదిలో ఐకేపీ ద్వారా 14కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం ద్వారా 3కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. కాగా వీటిలో ఇటీవల ఒక్క అయ్యవారిపల్లి కొనుగోలు కేంద్రాన్ని మాత్ర ప్రారంభించిన కొనుగోలు మాత్రం చేయడం లేదు. ఇక విఠలపూర్, అన్నాసాగర్, మొగుల్‌మడ్క, కాన్‌కుర్తి, మల్‌రెడ్డిపల్లి లోకుర్తి, ఆశన్‌పల్లి, బాపన్‌పల్లి, కందెన్‌పల్లి, గడిమున్కన్‌పల్లి, పిడెంపల్లి, నర్సాపూర్, కంసాన్‌పల్లి, గ్రామాల్లో ఐకేపీ కేంద్రాలు కొనులుకు సిద్ధంగా ఉన్న ఏ కేంద్రాల ధాన్యం ఏఏ రైస్‌మిల్లులకు పంపించాలన్న విషయమై ఉన్నతాధికారులు ట్యాగింపు ప్రక్రియను పూర్తిచేయక పోవడంతో కొనుగోలు చేపట్టడం లేదని అధికారులు అంటున్నారు. రైతులు మాత్రం పూర్పిడి చేసిన ధాన్యాన్ని అకాల వర్షాల భయంతో నిల్వచేసుకోలేక ప్రైవేట్ మార్కెట్‌లో తక్కువ ధరకు విక్రయిస్తు నష్టపోతున్నారు.

మద్దతు ధర ఇవ్వాలి



వరి రైతులు చేతికందిన పంటను నూర్పిడి చేసుకుంటున్నారు. వేరే మండలాల్లో కొనుగోలు ప్రారంభించిన మండలంలో వరిధాన్యం కేంద్రాలు ఏర్పాటు చేస్తున్న కొనుగోలు ప్రారంభించలేదు. అధికారులు స్పందించి కొనుగోలు ప్రారంభించి మద్దతు ధర అందేలా చర్యలు చేపట్టాలి.

-మొగులప్ప, బీకేఎస్ జిల్లా నాయకుడు

కొనుగోలు ప్రారంభిస్తాం



ధాన్యం కొనులు కేంద్రాలను ప్రారంభించాలని ఉన్నతాధికారులు ఆదేశించడంతో కేంద్రాలను ఏప్రిల్ 1 నుంచి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాం. ప్రభుత్వం కనీస మద్దతు ధర ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2203, బి గ్రేడ్ ధాన్యం 2183గా ధరను నిర్ణయించారు. ఆయా కొనుగోలు కేంద్రాలను మిల్లులకు అనుసంధానం చేసిన వెంటనే ధాన్యం కొనుగోలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. ట్యాగ్ చేసిన వెంటనే కొనుగోలు చేపడతాం.

-నర్సింహులు, ఏపీఎం, దామరగిద్ద

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

మరికల్: ప్రతి ఒక్కరూ తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ మురళి అన్నారు. మండలంలోని మాధవరం, పల్లెగడ్డ గ్రామాల్లో మంగళవారం కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ శాంతియుత వాతావరణంలో నిర్వహించడానికి ఎన్నికల సంఘం, పోలీసుశాఖ అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. ఎన్నికల విషయంలో ఎవరైన అవాంఛనీయ సంఘటనలకు పాల్పడే అవకాశం ఉన్నట్లు ఎవరి దృష్టికి వచ్చిన వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు.

'ఇఫ్తార్'లో ఎమ్మెల్యే



జామా మసీదు ఇఫ్తార్‌లో ఎమ్మెల్యే

నారాయణపేట రూరల్ : పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు చేసే ఉపవాసదీక్ష విరమణ సందర్భంగా సాయంత్రం వేళలో నిర్వహించే ఇఫ్తార్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని జామా మసీద్‌లో జరిగిన ఇఫ్తార్‌లో ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు మసీదులో ప్రార్థనలు చేయగా, ఆమెను శాలువాతో సన్మానించారు. పండుగ విశిష్ఠతపై మాట్లాడారు. అనంతరం ముస్లింలు ఒకరికొకరు పండ్లు తినిపించుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న కమిటీ సభ్యులు, గ్రామస్తులు

ధన్వాద: ఈ నెల 16నుంచి కొనసాగనున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్లను ఆలయంలో మంగళవారం కమిటీ సభ్యులు విడుదల చేశారు. 16న ఉదయం కలశపూజతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. 17న శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం, అన్నదానం, రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. 18న తెల్లవారు జామున రథోత్సవం, అడుగుల భజన నిర్వహిస్తారు. 19న స్వామివారి సర్వదర్శనం, పురవీధుల గుండా పల్లకిసేవ ఉంటుందని కమిటీ సభ్యులు తెలియజేశారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాల్సిందిగా కోరారు.

చలి వేంద్రం ప్రారంభం



ఊట్కూర్‌లో బస్టాండ్ వద్ద చలివేంద్రం ప్రారంభిస్తున్న సభ్యులు

నారాయణపేట రూరల్: పట్టణంలోని ప్రధాన రహదారిపై లయన్స్‌క్లబ్ ఆఫ్ పేటటౌన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రంతోపాటు సరాఫ్‌బజార్‌లో బాలాజి జువెలర్స్ నిర్వాహకులు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విపరీతమైన ఎండలు ఉండటంతో ప్రజలు దాహంతో అలమటిస్తున్నారని, డబ్బులు పెట్టి కొనలేని వారికి ఈ చలివేంద్రం ఎంతో ఉపకరిస్తుందన్నారు. వేసవికాలం పూర్తిగా ఉచితంగా చల్లటి నీళ్లు అందించడం అభినందనీయమన్నారు. ఆయా కార్యక్రమాల్లో లయన్స్‌క్లబ్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలోని బస్టాండ్ వద్ద మంగళవారం సేవాభారతి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సేవాభారతి సభ్యులు కరునాకర్, భాస్కర్, గజ్జెల శ్రీనివాస్, భరత్, నర్సింగప్ప తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కనకరాయ జాతర ఉత్సవాలు

దామరగిద్ద: మండలంలోని కనకరాయ స్వామిజాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జాతర ఉత్సవాలకు స్థానిక ధాత బొంబాయి వెంకటప్ప హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు పల్లకి సేవా జెల్దిబిందె, ప్రత్యేక భజనలు చేపట్టారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. స్థానిక కనకరాయ స్వామి జాతర ఉత్సవాల్లో ఎమ్మెల్యే పర్ణికారెడ్డి దంపతులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నసాగర్‌లో నిర్వహించిన గ్రామంలో నిర్వహించిన పోతురాజు జాతర ఉత్సవాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు బాల్‌రెడ్డి, రఘు,శ్రీనివాస్ పాల్గొన్నారు.

చెన్నకేశవస్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ



చెన్న కేశవస్వామి ఆలయ నిర్మాణానికి పూజలు చేస్తున్న మాల జనసంఘం నాయకులు

అమరచింత: పట్టణంలోని మాల కాలనీలో సోమవారం చెన్నకేశవస్వామి ఆలయ నిర్మాణం కోసం భూమిపూజ కార్యక్రమాన్ని మాల జన సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ 1977లో మాలల కోసం మఠం బావి సేట్ నుంచి ప్రభుత్వం ఎకరా 20 గుంటల భూమిని కొనుగోలు చేసి 23 మందికి ఇంటి స్థలాలకు కేటాయించారన్నారు. మిగిలిన పది శాతం భూమిలో బడి, గుడి నిర్మాణం కోసం అప్పట్లో స్థలాన్ని ఖాళీగా ఉంచారని తెలిపారు. ప్రస్తుతం ఖాళీ స్థలాన్ని కొంత మంది కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తుడడంతో తమ స్థలాన్ని కాపాడుకునేందుకు ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో మాల జన సంఘం నాయకులు వెంకట్రాములు, వెంకటస్వామి, రామస్వామి, శేఖర్, రమేష్, సూరి, ప్రశాంత్, నరేష్, శ్రీనివాసులు, వరలక్ష్మి, పద్మ, కళావతి, లత, వనజ పాల్గొన్నారు.

అలరించిన రెండు బండ్ల గిరక పోటీలు



బండి లాగు పోటీల్లో పాల్గొన్న ఎడ్ల బండ్లు

అమరచింత: పట్టణంలోని రాంనగర్‌లో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రెండు బండ్ల గిరక లాగుడు పోటీలను నిర్వహించారు. రాంనగర్ కాలనీకి చెందిన రైతులే కాకుండ పట్టణంలోని రైతులు తమ ఎడ్ల బండ్లతో పోటీల్లో పాల్గొన్నారు. రసవత్తరంగా జరిగిన రెండు గిరక బండి లాగు పోటీలో కొంకనోనిపల్లి వెంకటన్నకు చెందిన ఎద్దులు మొదటి బహుమతిని గెలుచుకున్నాయి. రెండో బహుమతిని తోకలి సత్యనారాయణ, మూడో బహుమతిని బోగిమి రాజన్న ఎద్దులు కై వసం చేసుకున్నాయి. మొదటి బహుమతి విజేతకు వెండి కడియాన్ని బహుమతిగా బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి మేర్వరాజు అందించగా.. మిగిలిన ఎద్దులకు గజ్జెలు బహుకరించి సన్మానించారు.

నర్సరీ మొక్కలకు నీడ కరువు



గ్రీన్ నెట్ లేని నర్సరీ

అమరచింత: మున్సిపల్ కార్యాలయ ఆవరణంలోని ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసిన నర్సరీ మొక్కలకు నీడ కరువైంది. వేసవి ఎండలు రోజురోజుకూ ముదురుతున్న సమయంలో మొక్కలు ఎండ తీవ్రతకు వాడుముఖం పడుతున్నాయి. రోజు వారిగా నీటిని ఉదయం, సాయంత్రం అందిస్తున్నా నర్సరీకి గ్రీన్ టెంట్ లేని కారణంగా మొక్కలు ఎండిపోతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి నర్సరీకి శాశ్వత నీడ కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

గోడ గడియారాల పంపిణీ

దేవరకద్ర: బల్సుపల్లిలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు చంద్రమౌళి ఆధ్వర్యంలో గోడ గడియారాలను పంపిణీ చేశారు. గ్రామంలోని ఇంటింటికి తిరిగి కార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి ఆదేశాలతో కార్యక్రమం నిర్వహించారు. ఆంజనేయులు,అక్షయ్‌కుమార్ పాల్గొన్నారు.